



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 పేజీలు 04


నేటి కౌంటింగ్ ప్రక్రియ కొరకు

## పూర్తి ఏర్పాట్లతో సిద్ధం

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 37 మంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 20 మంది కౌంటింగ్ సహాయకులు,, క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ బెల్లంపల్లి మున్సిపాలిటీకి సంబంధించి 34 వార్డులకు గాను 17 టేబుల్స్ ఏర్పాటు చేసి 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, చెన్నూరు మున్సిపాలిటీకి సంబంధించి 18 వార్డులకు గాను 9 టేబుల్స్ ఏర్పాటు చేసి, 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి సంబంధించి 15 వార్డులకు గాను 8 టేబుల్స్ ఏర్పాటు చేసి 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, క్యాతనపల్లి మున్సిపాలిటీకి సంబంధించి 22 వార్డులకు గాను 22 టేబుల్స్ ఏర్పాటు చేసి రౌండ్ కి 1 వేయి ఓట్ల చొప్పున 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, మంచిర్యాల నగరపాలక సంస్థకు సంబంధించి 60 వార్డులకు గాను 60 టేబుల్స్ ఏర్పాటు చేసి రౌండ్ కి 1 వేయి ఓట్ల చొప్పున లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.





మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు

## ఏర్పాట్లతో సర్వం సిద్ధం

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటుచేసిన ఆసిఫాబాద్ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, ఒక హాల్ లో 5 టేబుల్ ల చొప్పున 2 హాల్ లలో 10 దేవుళ్ళు ఏర్పాటు చేసి 20 వార్డులను 2 రౌండ్ లలో ఓట్ల లెక్కింపు చేయడం జరుగుతుందని తెలిపారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీ కౌంటింగ్ కేంద్రాన్ని కాగజ్ నగర్ పట్టణంలోని డి ఎ వి పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, 30 వార్డులకు 2 రౌండ్లలో కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని, ప్రతి టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ సహాయకులు విధులు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ చేపడుతున్నామని, కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది తమకు కేటాయించిన కౌంటింగ్ కేంద్రాలకు ఉదయం 6.30 గంటలకు చేరుకోవాలని, కౌంటింగ్ ప్రక్రియను పూర్తి బందోబస్తు మధ్య నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యం కోసం

## ప్రగతి కార్యక్రమం నిర్వహణ

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 12,సూర్య మేజర్ న్యూస్**
మహిళల ఆరోగ్యం, పరిశుభ్రత, సాధికారత లక్ష్యంగా 'ప్రగతి'



కార్యక్రమాన్ని గురువారం జైనథ్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. ( మిగితా...2లో )

## కార్మికుల ఐక్యతను చాటిన దేశవ్యాప్త సమ్మె

### - నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి

**మందమర్రి, ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్.**
కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐఖ్య కార్మిక సంఘాల ఆద్వర్యంలో గురువారం చేపట్టిన దేశవ్యాప్త సమ్మె విజయవంతమైంది. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా 29 చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా అమలు చేయడాన్ని నిరసిస్తూ మందమర్రి ఏరియాలోని గనులు, వివిధ విభాగాల సింగరేణి కార్మికులు పెద్దఎత్తున తమ విధులకు గౌర్హాజరై సమ్మెలో పాల్గొని కార్మికుల ఐక్యతను చాటారు. దీంతో ఏరియా గురువారం తొలి, రెండవ షిఫ్టులలో పూర్తి స్థాయిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. దాదాపు మూడో షిఫ్ట్ లోనూ ఇదే ప్రభావం ఉంటుందని ఐఖ్య కార్మిక సంఘాల నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ కార్మిక వర్గ ప్రయోజనాల కోసం



దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో సుమారు 30 కోట్ల మంది సంఘటిత అసంఘటిత కార్మికులు పాల్గొని కార్మికుల ఐక్యతను మరోసారి చాటారని తెలిపారు. బ్రిటిష్ హయాంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న అనేక హక్కులను హరించేందుకు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తుందని, ఇదే అమలు జరిగితే కార్మిక వర్గం సుదీర్ఘకాలం పోరాడి సాధించుకున్న హక్కులను కోల్పోవడమే కాకుండా కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెండవసారి కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంటులో 29 చట్టాలను 4 లేబర్ కోడులుగా చేసి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని, కార్మిక సంఘాలు లేకుండా పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలను 12 గంటలుగా మారుస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులకు అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు. తక్షణమే 4 లేబర్ కోడ్ విధానాలను వెనక్కు తీసుకొని పోరాడి సాధించుకున్న 29 చట్టాలనే అమలు చేయాలని, లేని పక్షంలో ఆందోళనలు నిరసనలు నిరవధిక సమ్మె చేసైనా సరే హక్కులు సాధించుకుంటామని నాయకులు తెలియజేశారు. కార్మికులకు అండగా ఉన్న కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసి కార్మికులను విదేశీ పెట్టుబడి దారుల క్రింద బానిసలుగా మార్చేందుకు కార్మికులకు చట్టాలు లేకుండా కోడ్లుగా మార్చి కార్మిక వర్గాన్ని శ్రమదోపిడికి గురిచేయడానికి చూస్తున్నారని, చివరకు సమ్మె చేస్తే జరిమానాలు జైలు శిక్షలు వేసే విధంగా చేస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ కార్మికులు సమ్మెలో పాల్గొని కార్మికుల ఐక్యతను చాటారని, సింగరేణి సంస్థను కాపాడుకోవాలంటే ఇదే స్ఫూర్తితో, కార్మికులను కలుపుకుని హక్కుల సాధనకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, సిఐటియు, టీబీజీకేఎస్ జేఏసీ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com


# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని





సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, సామాగ్రి సమకూరుస్తామని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో భోజనశాల నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. మధ్యాహ్న భోజనంలో ఆహారం తయారీకి వినియోగిస్తున్న సామాగ్రిని పరిశీలించి తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను మాత్రమే వినియోగించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేసి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్ :**



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ - సెటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో ఏర్పాటుచేసిన శిక్షణ సంస్థను జోనల్ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. రవీంద్రబాబు, కరీంనగర్ రీజనల్ హెడ్ అపర్ణరెడ్డి, ఆర్ - సెటి సంచాలకులు ఆశిష్ వార్లే, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మంచిర్యాల ప్రాంతంలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణను అందించి ఉపాధి కల్పించే దిశగా అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో టాస్క్ కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి శిక్షణ కోర్సులలో నిరుద్యోగ యువతకు నైపుణ్యత కల్పించడం జరుగుతుందని, రోబోటిక్, మిషనరీస్, ఎలక్ట్రికల్ ఇతర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని యువత స్వయం ఉపాధి పొందాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం ద్వారా లబ్ధిదారులకు 2 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వ శాఖల అధికారులు

# చర్యలు తీసుకోవాలి

## - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్:**

ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం రోజున జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించి డివిజన్ పరిధిలో కొనసాగుతున్న పనులు, ప్రజా సంక్షేమ పథకాల అమలు అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజల సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.



కార్యాలయంలోని విభాగాలను పరిశీలించి కార్యాలయ సొంత భవనం నిర్మాణం కొరకు స్థలాన్ని గుర్తించాలని అధికారులకు సూచించారు. బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి ఈ నెల 13వ తేదీన జరగనున్న కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఓట్ల లెక్కింపులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా



పకడ్బందీగా లెక్కింపు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో చేపట్టిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను సందర్శించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్, తహసిల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యం కోసం ప్రగతి కార్యక్రమం నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మొదటి పేజీ తరువాయి...**

దేశంలోని ప్రముఖ టెలికాం మౌలిక వసతుల సంస్థ ఇండస్ టవర్స్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా, పింకిషే ఫౌండేషన్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా జ్యోతి ప్రజ్వలన చేసి



కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యం, విద్యపై పెట్టే పెట్టుబడి సమాజ భవిష్యత్తును ప్రభావితం చేస్తుందన్నారు. రుతుక్రమంపై ఉన్న అపోహలను తొలగించి కిశోర బాలికలు, మహిళల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు అవసరమని పేర్కొన్నారు. 'ప్రగతి' కార్యక్రమాన్ని జిల్లాలో నిబద్ధతతో అమలు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుపై దృష్టి సారించి ఐఐటీ, ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో అవకాశాలు సాధించాలని సూచించారు. ఇండస్ టవర్స్ ప్రతినిధి అరుణ్ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణకు తమ సంస్థ కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన పెంచడం ద్వారా మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అనంతరం మోడల్ స్కూల్ కు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించి, ఈ సందర్భంగా అధికారులను కలెక్టర్ అభినందిస్తూ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, సంతోష్ రామ్, సీసీఈఓ అరుణ్, పింకిషే ఫౌండేషన్ ప్రతినిధులు శాతిని గుప్తా, అరుణ్ గుప్తా, జైనథ్ సర్పంచ్ మమత, ప్రత్యూష, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై వినతిపత్రం

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్**

కార్మికుల వివిధ సమస్యలను పరిష్కరించాలంటూ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు స్థానిక అధికారులకు వినతిపత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా కనీసం రూ. 26,000 వేతనం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించాలని కోరారు. అలాగే కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సదుపాయాలను అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి శాశ్వత




ఉద్యోగాలు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. పనిభారానికి తగిన విధంగా సిబ్బంది నియామకం చేయాలని, కార్మికులపై అన్యాయ చర్యలు నిలిపివేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సిఐటియు నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు, కార్మిక సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామ సమైక్య భవనాల నిర్మాణానికి భూమి పూజ

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి12, సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూర్, మేరగూడ గ్రామలలో ఈజీఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయల నిధులతో మంజూరైన గ్రామ సమైక్య భవన నిర్మాణాలకు గురువారం రోజున ఎంపీడీఓ ఆల్బర్ట్,ఎల్లూర్ సర్పంచ్ చప్పిడి రవీందర్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సమైక్య భవనం ద్వారా మహిళా సంఘాలు స్వయం సహాయక సంఘాలు గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు ఒక కేంద్రంగా మారుతుందని, అలాగే భవన నిర్మాణం పూర్తయ్యాక గ్రామానికి మరింత ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రయ్య, హౌసింగ్ ఏఈ అక్షిత,ఎస్ఏ దుర్గం తులసి రామ్,ఉపసర్పంచ్ దుర్గం నారాయణ, వార్డ్ సభ్యులు సునీత,దామోదర్, అశోక్,ఎల్లూర్ మాజీ సర్పంచ్ కుకిడే రాజేశ్వర్, సిర్పూర్ తాలూకా అరె కుల సంఘం అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ ప్రేమనందం నాయకులు శోభన్, శ్రీకాంత్, సిర్పూరం భీమయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్ :** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ - సెటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో ఏర్పాటుచేసిన శిక్షణ సంస్థను జోనల్ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. రవీంద్రబాబు, కరీంనగర్ రీజనల్ హెడ్ అపర్ణరెడ్డి, ఆర్ - సెటి సంచాలకులు ఆశిష్ వార్లే, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ




సంస్థను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మంచిర్యాల ప్రాంతంలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణను అందించి ఉపాధి కల్పించే దిశగా అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో టాస్క్ కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి శిక్షణ కోర్సులలో నిరుద్యోగ యువతకు నైపుణ్యత కల్పించడం జరుగుతుందని, రోబోటిక్, మిషనరీస్, ఎలక్ట్రికల్ ఇతర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని యువత స్వయం ఉపాధి పొందాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువతకి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సి ఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం

### - జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి

**మంచిర్యాల,ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్ :** సి ఎం కప్ - 2025 లో భాగంగా జిల్లాస్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి అన్నారు.



గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, అధికారులు, క్రీడాకారులతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ జిల్లా యువజన క్రీడా సేవల అధికారి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సి ఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామీణ, మండల, నియోజకవర్గస్థాయి స్థాయి పోటీలను పూర్తిచేసుకుని జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారని, క్యారమ్స్, చెస్, పికిల్ బాల్,బ్యాడ్మింటన్,అథ్లెటిక్స్,యోగా,టైక్వాండో,సెపక్ తక్రా,ఇతర క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల విద్యాధికారి శ్రీనివాస్,డిసిబి ఈ ఇంచార్జ్ మహేశ్వర్ రెడ్డి, మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రమేశ్, జిల్లా ఎస్జిఎఫ్ కార్యదర్శి ఎండి.యాకూబ్, ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ రాజేష్, వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు రేణి రాజయ్య, కె.రామ్మోహన్ రావు, సూర సుదర్శన్, సిరంగి గోపాల్, బండి రవి,గాజుల శ్రీనివాస్, బెల్లం శ్రీనివాస్, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాస్ రెడ్డి,విఠల్,సంతోష్, విజయ్, నందం శ్రీనివాస్, కె.జ్యోతి, సాగర్,రోజి వరకుమారి,ఎ.వరలక్ష్మి, గుమాస వరలక్ష్మి, దాసరి మల్లేష్, సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు

# బెల్లంపల్లిలో భారీ స్పందన

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్:**

ప్రధాని నరేంద్ర మోడీ 4 లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా గురువారం రోజున జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బెల్లంపల్లి సింగరేణి సివిక్, సివిల్ విభాగంలో విధులు బహిష్కరించి నిరసన చేపట్టి అంబేద్కర్ చౌరస్తాలో నాలుగు లేబర్ కోడ్ పత్రాల దహనం చేసిన కార్మిక సంఘాల ఐక్యవేదిక. గురువారం జరుగుతున్న దేశవప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఐఎఫ్టియు, కార్మిక సంఘాల ఐక్యవేదిక నిరసన కార్యక్రమం చేపట్టింది. కార్మిక హక్కులను ఉద్యోగ భద్రతను హరించే నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున కార్మికులు నినాదాలు చేసినారు. కార్పొరేట్లకు దేశ పారిశ్రామిక రంగాన్ని కట్టబెట్టడానికి అడ్డంకిగా ఉన్నాయని, కార్పొరేట్ల ప్రయోజనాలు నెరవేర్చాలంటే 29 చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించి అమలు చేయుటకు పూనుకున్నది. ఇప్పటికే దేశంలోని పారిశ్రామిక రంగం పూర్తిగా ప్రైవేటు కార్పొరేటు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ గుప్పెట్లోకి వెళ్లిపోయిందని అన్నారు. దేశ ప్రజలు కార్మికులు రైతుల కంటే కూడా కార్పొరేట్, అమెరికా సామ్రాజ్యవాద అనుకూల విధానాలే నరేంద్ర మోడీ దేశభక్తిగా భావిస్తున్నారని కార్మిక సంఘాలు ధ్వజమెత్తాయి. అమెరికాతో



కుదుర్చుకున్న ట్రేడ్ డీల్ (తాత్కాలిక వ్యాపార ఒప్పందం) మోడీ చేసుకున్నారని అన్నారు. వ్యాపార ఒప్పందం వలన చౌకగా దొరికే రష్యా చమురు కంటే, తాను ఆక్రమించుకున్న వెనిజులా నుంచి అధిక ధరకు తమరు దిగుమతి చేసుకునే ఒప్పందం, వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు రేపు భారతదేశ ప్రజలకు విపరీతధరల భారాన్ని మోప నున్నాయని ఈ అధిక ధరల భారం ఇప్పటికే సామాన్య మధ్యతరగతి ఉద్యోగ జీవులను, నిజ వేతనాలు పడిపోయి ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు.నరేంద్ర మోడీ కార్మిక ప్రజా రైతాంగ వ్యతిరేక విధానాలను తరిమికొట్టడానికి ఈ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని, కార్మికులు ప్రజలు రైతాంగం పోరాడి నరేంద్ర మోడీ నాలుగు లేబర్ కోడ్ లను అమెరికాతో చేసుకున్న వ్యాపార ఒప్పందాన్ని రద్దు చేసుకునే వరకు పోరాడాలని కార్మికులకు కర్షకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. సమ్మెలో పాల్గొన్న కార్మికులకు విప్లవ జట్ట జ్జా లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి. చాంద్ పాష, జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు చరణ్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టి. మని రామ్ సింగ్, గైని. తిరుపతి, బొల్లు.మల్లయ్య, పుల్లూరి పోశం, టియుసిఐ నాయకులు, శంకర్, రాజ్ కుమార్, ఎస్ జి కె ఎస్, కన్వీనర్ అంబాల మహేందర్, ఎన్నం శంకర్, టిఎస్యుఎస్, కార్యనిర్వాహక అధ్యక్షుడు నీరటి రాజన్న, ఎస్సిసిడబ్ల్యూయు, టిఎఫ్టియు, శ్యామ్, కృష్ణవేణి, వెంకటి, కొమురయ్య, శ్రీనివాస్, గణేష్, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

### అన్ని లావాదేవీలు ఆన్లైన్ చేయాలి ఉట్నూర్ జీసీసీ

## డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్

**ఉట్నూర్ ,సూర్య మేజర్ న్యూస్:** గిరిజన సహకార సంస్థ (జీసీసీ), ఉట్నూర్ డివిజన్ పరిధిలోని అన్ని సొసైటీ లలో జరిగే ఆర్థిక లావాదేవీలు అన్ని ఆన్లైన్ చేయాలనీ, సాంకేతికత ఉపయోగించుకొని ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా రిజస్టర్ల ను నిర్వహించాలని ఉట్నూర్ జీసీసీ డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ స్పష్టం చేశారు.గురువారం ఉట్నూర్ కెబి కాంప్లెక్స్ లోని సమావేశ మందిరం లో లిగిరిజన సహకార సంస్థ జీసీసీ ఉట్నూర్



డివిజన్ లో పనిచేస్తున్న సొసైటీ సీనియర్ మేనేజర్లు, మేనేజర్లు, అకౌంటెంట్ లు, జూనియర్ అసిస్టెంట్ లు, కంప్యూటర్ ఆపరేటర్ లకు రెండు రోజుల శిక్షణ మరియు సమీక్ష సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ అన్ని లావాదేవీలు ఆన్లైన్ చేయాలనీ, సిబ్బంది కి అవగాహన కల్పించటం కోసం హైద్రాబాద్ నుండి రిసోర్స్ పర్సన్ ని పిలిపించి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.వెంటనే అన్ని కాష్ బుక్ లను ఆన్లైన్ చేయాలనీ, అమలు చేయని సిబ్బంది పై చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. వసతి గృహాలకు సరఫరా చేసే నిత్యావసర వస్తువుల తో పాటు సొసైటీల లో జరిగే లావాదేవీలు, పెట్రోల్ బంక్ లు, నిత్యావసర వస్తువుల విక్రయశాల డీఆర్ డిపోలో జరిగే సమస్త లావాదేవీలు ఆన్లైన్ చేయాలనీ ఆదేశించారు. దానికి సంభందించిన సాఫ్ట్ వేర్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ ఎల్విఎస్ రవి కుమార్, సీనియర్ మేనేజర్ సంతోష్ కుమార్, సూపరింటెండెంట్ గులాబ్ సింగ్, మేనేజర్లు శ్రీనివాస్, రమేష్, ఇస్తారి,మనోహర్ అకౌంటెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డివిజనల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### రోబోటిక్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన స్లేట్ హైస్కూల్ విద్యార్థులు

**జన్నారం, ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్ :** గత నెల 10న రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆన్లైన్ పరీక్షలో జన్నారం స్లేట్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రతిష్టాత్మక రోబోటిక్స్ పోటీల్లో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు పాల్గొన్నప్పటికీ జన్నారం స్లెట్ హైస్కూల్ విద్యార్థులైన శ్రేయష్, శౌర్య, వైభవ్ లు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవడం సంతోషంగా ఉందని స్లేట్ పాఠశాల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రతిభ కనబరచడంతో పాటు 5000 రూపాయల నగదును సైతం తమ విద్యార్థులు దక్కించుకున్నారని అన్నారు. ఈ పోటీల్లో విజయం సాధించడానికి ఏటీఎం అలాగే ఈ బోర్డ్ ఇన్చార్జి శ్రావణి కారకురాలుగా భావించి ఆమెను శ్రీకాంత్ రెడ్డి అభినందించారు. అదేవిధంగా విజయం సాధించిన ముగ్గురు విద్యార్థులను పాఠశాల చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తో పాటు ప్రిన్సిపాల్ షిరిన్ ఖాన్, ఉపాధ్యాయులు జాకీర్, అస్మా అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో సైతం రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో మరిన్ని విజయాలు సాధించి పాఠశాల పేరు ప్రతిష్టను చాటాలని ఆకాంక్షించారు.



# నేడే మున్సిపల్ మహా తీర్పు

### - బెల్లంపల్లి పీఠం ఎవరిది?

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపాలిటీలో నేడు ఓట్ల లెక్కింపు జరగనుండగా పట్టణమంతా




ఉత్కంఠ వాతావరణం నెలకొంది. 34 వార్డుల్లో పోటీ చేసిన 173 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల నుంచి బయటపడనుంది. చైర్మన్ పీఠం ఎవరి చేతికి చేరుతుందన్న దానిపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. కౌంటింగ్ కేంద్రంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఏసీపీ రవికుమార్ నేతృత్వంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, అనుమతి ఉన్నవారికే ప్రవేశం కల్పిస్తున్నారు. లెక్కింపునకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. శిక్షణ పొందిన సిబ్బందితో పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మున్సిపాలిటీలో మొత్తం 44,554 మంది ఓటర్లలో 33,350 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 74.85 శాతం పోలింగ్ నమోదైంది. ఈ భారీ ఓటింగ్ శాతం ఫలితాలపై కీలక ప్రభావం చూపనుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రధాన పార్టీలతో పాటు పెద్ద సంఖ్యలో స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉండటంతో పోరు త్రిముఖంగా మారింది. ఓట్ల చీలిక ఫలితాలను మలుపు తిప్పే అవకాశముందని అంచనాలు వినిపిస్తున్నాయి. మొత్తంగా బెల్లంపల్లి మున్సిపల్ రాజకీయాల్లో నేడు తుది తీర్పు వెలువడనుండగా, పట్టణ ప్రజలంతా ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.



సూర్య



# గజదొంగ అరెస్టు

## - 11.4 తులాల బంగారం, 20 తులాల వెండి స్వాధీనం - ఎస్పీ అఖిల్ మహాజన్




**ఊట్నూర్, ఫిబ్రవరి 12,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరుగుతున్న రాత్రి దొంగతనాల 7 కేసులను ఛేదిస్తూ పోలీసులు గజదొంగను అరెస్టు చేసినట్లు తెలిపారు.నిందితుడు టేకం రామారావు తుకారం (40), తండ్రి ఆనందరావు, నాగాపూర్ గ్రామం, ధంతనపల్లి గ్రామపంచాయితీ,ఉట్నూర్ మండలానికి చెందిన ఇతనిపై మొత్తం 36 కేసులు నమోదై ఉండగా, కరీంనగర్ మరియు సిద్దిపేట్ ప్రాంతాల్లో దొంగతనాలు చేసినందుకు గతంలో రెండు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించి జనవరి నెల 6న విడుదలైన అనంతరం మళ్లీ ఉట్నూర్ మండలంలో వరుసగా ఇళ్లలో దొంగతనాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఉట్నూర్ మండల పరిధిలో మొత్తం ఏడు రాత్రి దొంగతన కేసులు నమోదయ్యాయి. గత నెల 6న విడుదలైన క్షణం నుండి మంచిర్యాలలో స్కూటీ దొంగతనం చేసి ఉట్నూరుకు వచ్చి, ఊరు శివారులో పాడుబడ్డ ఇళ్లలో, నిర్మాణం జరుగుతున్న ఇళ్లలో నివాసం ఉంటూ, రాత్రి సమయాలలో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. ఈరోజు ఉదయం దొంగిలించిన బంగారం, వెండి సామాగ్రితో మంచిర్యాల వైపు పారిపోతుండగా కొత్తగూడ ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండి నిందితుడిని పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు ప్రతి ఒక్కరు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలని, గ్రామాలలో పట్టణాలలో వీధులలో ప్రత్యేకంగా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్న సమయంలో దొంగతనాలు జరగకుండా ఉంటాయని, ఒకవేళ జరిగినప్పుడు వాటిని చేదించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. పట్టణంలో జిల్లా పోలీస్ శాఖ వివిధ రకాల స్వచ్ఛంద సంస్థల ద్వారా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.దొంగతనం జరిగిన ప్రదేశంలో క్లూస్ టీం, (డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ యూనిట్) వచ్చేంతవరకు సంఘటన స్థలం యజమానులు, కుటుంబ సభ్యులు, మిత్రులు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. జిల్లాలో పటిష్టమైన క్లూస్ టీం వ్యవస్థ విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. దొంగతనాలను అరికట్టడానికి ఊర్లకు వెళ్లే సమయంలో యజమానులు ప్రజలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ని సంప్రదించి తమ వివరాలను పొందుపరచాలని రాత్రి పెట్రోలింగ్ సమయాల్లో పోలీసులు సంచరిస్తూ అప్రమత్తతో ఉంటారని తెలిపారు. పెద్ద పెద్ద తాళాలు బయటకు కనిపించే విధంగా వేసి, దొంగలకు అవకాశాలు ఇవ్వవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ ఎం. ప్రసాద్, ఎస్సై గుంపుల విజయ్ మరియు పోలీస్ సిబ్బంది ఆర్ శ్యామ్ రావు, బి నరేష్, ఐ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# కౌటాగం గ్రామంలో మహాశివరాత్రి జాతర సందడి ప్రారంభం ఉత్సవాలకి ముస్తాబావుతున్న శివాలయం

**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం కౌటాగం గ్రామపంచాయతీ పరిధిలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతర సందర్భంగా దేవాలయం ఆవరణలో సర్పంచ్ కాతిలే మంజుల మధుకర్ జాతర నిర్వహణకు క్రీడా మైదానం కొరకు ట్రాక్టర్ తో భూమిని చదును చేయించారు గంగ స్నానానికి గోదావరి నది తీరానికి



గ్రామస్తులు ఈరోజు బయలుదేరి వెళ్లారు. అక్కడ నుంచి పవిత్ర గంగ జలాన్ని జారితో తీసుకువచ్చి గ్రామ శివాలయంలో శివుడికి గంగ స్నానం చేయించనున్నారు.గిరిజన సంప్రదాయాల ప్రకారం శివునికి ప్రత్యేక పూజలు, దీపారాధన నిర్వహించనున్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు కలిసి భక్తి శ్రద్ధలతో కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.ఆదివారం నుంచి మూడు రోజుల పాటు జాతర జరుగనుంది. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్లు నిర్వహించనున్నారు. యువతకు క్రీడల్లో ప్రోత్సాహం ఇవ్వడం, గ్రామంలో ఐక్యత పెంపొందించడం ఈ జాతర లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ మహాశివరాత్రి జాతరను గ్రామస్తులు ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. జాతర సందర్భంగా భారీగా భక్తులు హాజరుకానున్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

## -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 12,సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రైవేట్ ఆసుపత్రుల రేడియా లిస్టులతో సమీక్షా సమావేశం.గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ అనిత మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరము, పుట్టబోయే శిశువు ఆడ మగనా అని అడగడం, నిర్ధారణ చేసి చెప్పడం రెండూ నేరమే అన్నారు.లింగ నిర్ధారణ కోసం సంప్రదించిన వారికి, ప్రోత్సహించిన వారికి, చేయించుకున్న వారికి చట్ట ప్రకారంగా మూడు సంవత్సరముల వరకు జైలు శిక్ష ఉంటుంది అని తెలిపారు. కావున అందరూ వైద్యులు గర్భ ధారణ పూర్వ గర్భస్థ పిండ ప్రక్రియ, నియంత్రణ లింగ ఎంపిక నిషేధ చట్టం ప్రకారంగా నడుచుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రతి స్కానింగ్ కేంద్రంలో రోగులకు, గర్భవతులకు వైద్య సౌకర్యములు, కూర్చుండడానికి సదుపాయాలు,వీల్ చైర్లు మంచినీటి సౌకర్యము కల్పించాలని




అన్నారు.అదే విధంగా ప్రైవేటు ఆసుపత్రులకు స్కానింగ్ కేంద్రాలకు వచ్చే రోగుల వివరములను పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. కొత్తగా కమిషనర్ నుండి వచ్చిన ఫామ్ ఆఫ్ లలో నమోదు చేయాలని అన్నారు.స్కానింగ్ కోసం వచ్చే రోగుల ఆధార్ కార్డు వివరములను సేకరించాలని అన్నారు. అదేవిధంగా తీసుకుంటున్న చార్జీలు, ఫీజులు, వైద్యుల వివరములను గోడ పైన అతికించి ఉంచాలి అన్నారు. వైద్యుడు అందుబాటులో ఏ సమయంలో ఉంటాడో తెలియజేసే వివరములు తెలియజేయాలన్నారు. లింగ నిర్ధారణ పైన అవగాహన కార్యక్రమాల కోసం పోస్టర్లను అతికించాలి అన్నారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో యాక్ట్ కు సంబంధించిన పుస్తకము, ప్రతి స్కానింగ్ చేసుకుంటున్న వారి వివరములను నమోదు చేసే పుస్తకాలు, రిజిస్టర్లు అందుబాటులో ఉంచాలి అన్నారు. స్కానింగ్ కేంద్రాలలో ఎలాంటి ఆడా మగా నిర్ధారించే పోస్టర్లను ఉంచరాదు అన్నారు. స్కానింగ్ చేసుకునే రోగి వివరములను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలి అన్నారు. ముఖ్యంగా ఆడదే ఆధారం, మన కథ ఆడనే ఆరంభం, ఆడపిల్లను పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదవనిద్దాం, బేటి బచావో బేటి పడావో, కార్యక్రమంలో కూడా అవగాహన కలిగించాలని ఆదేశించారు. ప్రైవేటు ఆసుపత్రులు,స్కానింగ్ కేంద్రాలు ప్రభుత్వాసుపత్రులు స్కానింగ్ కేంద్రాలలో పోస్టర్లను అతికించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణశ్రీ, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ కోటేశ్వరరావు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, సీనియర్ రేడియాలిస్టులు డాక్టర్ వెంకటేశ్వరరావు,డాక్టర్ రాంబాబు, డాక్టర్ కీర్తి,డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రవి,డాక్టర్ రూప రమణి, 12 మంది రేడియాలిస్టులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలి. జిల్లా ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, సూర్య మేజర్ న్యూస్ :** ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని సూచించారు.అలాగే బైక్ ర్యాలీలు, టపాకాయలు కాల్చడం, డీజే లతో ర్యాలీలు వాటికి అనుమతి లేదన్నారు. లెక్కింపు కేంద్రాల వద్ద శాంతి భద్రతలు



కాపాడేందుకు మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసేందుకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వెలుపల 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని ఆమె తెలిపారు. లెక్కింపు కేంద్రాల పరిసరాలలో భద్రత కోసం ప్రత్యేక బందోబస్తును, క్యూఆర్ టీం లు, డాగ్ స్క్వాడ్ టీమ్స్, బాంబు డిస్పోసల్ టీమ్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ లు, సిద్ధంగా ఉంచనున్నట్లు తెలిపారు. ఎవరైనా నియమా వారిని ఉల్లంఘించినట్లయితే శాంతిభద్రతలకు వివాదం కలిగించే ప్రవర్తిస్తే వారిపై కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మహా శివారాత్రి జాతర మహోత్సవముల పోస్టర్ల ఆవిష్కరణ

**కౌటల 12 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్ :** మండలం తాటిపల్లి (కుల్తా) గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ శివ సిద్ధి హనుమాన్ మందిరంలో నిర్వహించనున్న 42వ మహా శివారాత్రి జాతర మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను గురువారం సిర్పూర్ మాజి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కోనేరు కోనప్ప మాట్లాడుతూ, శివారాత్రి జాతర మహోత్సవాలు భక్తి, శ్రద్ధలతో పాటు గ్రామీణ సాంప్రదాయాల ప్రతిబింబమని తెలిపారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు పాల్గొనే ఈ జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ తీసుకుంటున్న కృషిని అభినందించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు, భజన కార్యక్రమాలు, అన్నదానం, రథోత్సవం తదితర ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు. జాతర మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరగాలని ఆకాంక్షించారు.



# కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ, అవగాహన శిబిరం.

**కాగజ్నగర్, ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్ :**

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో ఆర్.ఓస్ , కౌంటింగ్ సూపర్వైజర్లు మరియు



కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ , మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి హాజరై కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ఎలక్షన్ మాస్టర్ ట్రైనర్ ఎం.ఏ. ఆసిఫ్ కౌంటింగ్ విధానంపై సవివరంగా అవగాహన కల్పించారు.

# నేడే తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

**రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో పురపాలక సంఘం ఎన్నికలు ముగిశాయి ఇందులో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ లో రెండవసారి నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో అభ్యర్థుల బవితవ్యం నేడు తేలనుంది. మొత్తం 22 వార్డుల గాను నిర్వహించిన ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ ప్రధాన పార్టీలుగా పాల్గొనగా ఒక్క స్థానంలో బిఎస్పి ఇతర ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల పోటీలో పాల్గొన్నారు. 11వ తేదీ నిర్వహించిన ఎన్నికలు బ్యాలెట్ బాక్స్ లను పోలీస్ బందోబస్తు మధ్య స్థానిక ఆర్ కే సి ఓ ఏ క్లబ్ స్ట్రాంగ్ రూం లో భద్రపరిచారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కలకు సంబంధించిన పనులను అధికారులు పూర్తి చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ.. 13వ తేదీ శుక్రవారం నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమవుతుందని ఇందులో వార్డ్ నుండి పోటీ చేసిన అభ్యర్థి, పోలింగ్ ఏజెంట్, ఎలక్షన్ ఏజెంట్ ఈ ముగ్గురికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు, లోనికి సెల్ ఫోన్లను అనుమతించమని తెలిపారు. ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో 24 మంది సూపర్వైజర్, 44 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 12 మంది ఆర్ఓ, 24 మంది ఎ ఆర్ ఓ, 25 మున్సిపల్ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ.. రామగుండం సీపీ..అంబర్ కిషోర్ ఝా ఆదేశానుసారం ఏసీబీ రవికుమార్ పర్యవేక్షణలో ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 100 మందితో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గేట్ పాస్ ఉన్నవారిని మాత్రమే లోనికి రావడానికి అనుమతిని ఇస్తామని వారు ఎటువంటి మొబైల్స్ లోపటికి తీసుకురావద్దని తెలిపారు, గెలిచిన అభ్యర్థులు ప్రమాణ స్వీకారం ఉన్నందున ఈనెల 16 వ తేదీ వరకు ఎన్నికల నియమావళి ఎలకషన్ కోడ్ అమలులో ఉంటుంది కనుక అందరూ సహకరించాలని తెలిపారు.